



చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి మద్దతుగా చేయి ఎత్తి ఓటేస్తున్న కౌన్సిలర్లు

అనంత 23 సత్యసాయి 22

- 'పది' ఫలితాల్లో ఉమ్మడి జిల్లాకు నిరాశ
- చివరి నుంచి నాలుగైదు స్థానాలు
- 'అనంత' అధమం
- ఉత్తీర్ణతలో బాలికలే టాప్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పది పరీక్ష ఫలితాలు అనంత, సత్యసాయి జిల్లాకు నిరాశనే మిగిల్చాయి. చివరి నుంచి నాలుగైదు స్థానాల్లో రెండు జిల్లాలు నిలిచాయి. మొత్తం 26 జిల్లాల్లో చూసినప్పుడు సత్యసాయి జిల్లా 22వ స్థానం రాగా, అనంతపురం జిల్లా 23వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం 81.14 శాతమయితే అనంతపురం జిల్లా ఉత్తీర్ణత శాతం 70.07 శాతం మాత్రమే సాధించారు. 30,700 మంది పరీక్ష రాయగా 21510 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక సత్యసాయి జిల్లాలో 21,084 మంది పరీక్ష రాశారు. ఇందులో 15,768 పాసయ్యారు. 74.79 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలికలు టాప్

పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలికలే అధికంగానున్నారు. అనంతపురం జిల్లాలో పరీక్ష రాసిన వారిలో 30,700 ఉన్నారు. వీరిలో బాలురు 15,733 మంది బాలురు ఉండగా, 14,967 మంది బాలికలు పరీక్ష రాశారు. ఇందులో 10,315 మంది బాలురు, 11,195 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 65.56 శాతం కాగా, బాలికలు 74.80 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. సత్యసాయి జిల్లాలో 21,084 మంది ఉండగా, బాలురు 10,901 మంది బాలురు, 10,183 మంది బాలికలు పది పరీక్ష రాశారు. 7719 మంది బాలురు, 8049 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 70.81 శాతం ఉత్తీర్ణత సాధించారు. 79.04 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు.



పాఠశాలల వారీగా ఉత్తీర్ణత

పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలల వారీగా చూసినప్పుడు ఎయిడెడ్ పాఠశాలలు నుంచి 406 మంది పరీక్ష రాయగా 309 మంది ఉత్తీర్ణులయ్యారు. 76.11 శాతం ఉత్తీర్ణత సాధించారు. బిసి వెల్ఫేర్ పరిధిలో 365 మంది పరీక్ష రాశారు. 314 మంది ఉత్తీర్ణత సాధించారు. 86.03 శాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1817 మంది పరీక్ష రాశారు. 917 మంది ఉత్తీర్ణులయ్యారు. 50.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెజిబివి 1218 మంది పరీక్ష రాయగా 884 మంది ఉత్తీర్ణులయ్యారు. 73.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. మున్సిపల్ పాఠశాలలు 2083 మంది పరీక్ష రాసి 1145 మంది పాసయ్యారు. 54.97 శాతం ఉత్తీర్ణ వచ్చింది. ఎపిఎంఎస్ 1261 మంది పరీక్ష రాసి 923 మంది పాసయ్యారు. 73.20 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ప్రయివేటు అన్ ఎయిడెడ్ 11,807 మంది పరీక్ష రాసి 10,856 మంది ఉత్తీర్ణులయ్యారు. 91.95 శాతం ఉత్తీర్ణులయ్యారు. మైనార్టీ వెల్ఫేర్ పరిధిలో 234 మంది పరీక్ష రాసి 213 మంది పాసయ్యారు. 85.84 శాతం ఉత్తీర్ణత లభించింది. సోషల్ వెల్ఫేర్ 657 మంది పరీక్ష రాసి 562 మంది పాసయ్యారు. 85.54 శాతం ఉత్తీర్ణులయ్యారు. ట్రైబల్ వెల్ఫేర్ 199 మంది పరీక్ష రాయగా 126 మంది పాసయ్యారు. 63.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో 10,653 మంది పరీక్ష రాయగా 5261 మంది పాసయ్యారు. 49.39 శాతం ఉత్తీర్ణత సాధించారు.

నెగ్గిన అవిశ్వాసం..!

- పదవి కోల్పోయిన కదిరి ఛైర్‌పర్సన్ నజీమున్నిసా
- అవిశ్వాసానికి 25 ఓట్లు
- 12 మంది కౌన్సిలర్లు గైర్హాజరు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఊహించినట్లుగానే కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. సొంత పార్టీ వైసిపి కౌన్సిలర్లే ఛైర్‌పర్సన్‌ను పదవి నుంచి దింపేస్తూ ఓటేశారు. దీంతో ఛైర్‌పర్సన్ నజీమున్నీసా పదవి నుంచి దిగిపోవడం లాంఛనమే అయ్యింది. ఇటీవల ఛైర్‌పర్సన్‌పై సొంత పార్టీ వైసిపి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ప్రత్యేక మున్సిపల్ సమావేశాన్ని నిర్వహిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం నాడు కదిరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక, అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో వివిఎస్.శర్మ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని నిర్వహించారు.

క్యాంపు నుంచి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి..

అసమ్మతి కౌన్సిలర్లు గత వారం రోజులుగా క్యాంప్‌లోకి వెళ్లారు. క్యాంపు నుంచి నేరుగా ప్రత్యేక బస్సులో కదిరి మున్సిపల్ కార్యాలయానికి బుధవారం ఉదయం 10.50 నిమిషాలకు చేరుకన్నారు. మున్సిపాల్టీలో మొత్తం 36 వార్డులు ఉండగా ఇందులో 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎక్స్‌అఫిషియో స్థానంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఎక్స్‌అఫిషియో సభ్యునితో కలిసి 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. మెజార్టీ కౌన్సిలర్లు ఓటేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఛైర్‌పర్సన్‌తో సహ 11 మంది కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరయ్యారు. అవిశ్వాసం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అవిశ్వాస తీర్మానం అంకం పూర్తవడంతో నూతన ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది. ఉన్నతాధికారుల ఆదేశాల అనంతరం ఈ ఎన్నికను నిర్వహించనున్నారు.

ఫలించని వైసిపి విప్ జారీ

కదిరి ఛైర్‌పర్సన్ స్థానాన్ని నిలుపుకోవాలని వైసిపి అధిష్టానం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సొంత పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ చేసినా వారు ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగానే చేతులెత్తి ఓటేశారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలో 36 వార్డులు ఉండగా అందులో 30 వార్డుల్లో వైసీపీ, ఐదు స్థానాల్లో టిడిపి, ఒక ఇంటిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి దక్కించుకోవడంతో రెండున్నరేళ్ల ఒప్పంద కాలపరిమితితో ఛైర్‌పర్సన్‌గా నజీమున్నీసాను ఎన్నుకున్నారు. కాగా ఛైర్‌పర్సన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతూ వచ్చింది. దీనికి తోడు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అధికారం కోల్పోవడంతో ఆమెపై అసమ్మతి మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో ఛైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి ఆమెను పదవి నుంచి దించేశారు.



ఓటింగ్‌కు ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న కౌన్సిలర్లు

కాశ్మీర్‌లో ఉగ్రదాడి అమానవీయం

మృతులకు సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి



కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో పర్యాటకులుపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు అమానవీయం అని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తెలిపారు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. టవర్‌క్లాక్ కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శన చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య అన్నారు. ఇలాంటి హింసను తీవ్రంగా ఖండించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరస్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. కాశ్మీర్ అంతా బాగుందని శాంతి భద్రతలు బేషుగ్గా పునరుద్ధరించామని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారం పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముత్తుజ, ప్రకాష్, వలీ, గోపాల్, ఇర్ఫాన్, మసూద్, నగర కమిటీ సభ్యులు జీవ, రాజు, లక్ష్మీనారాయణ, బాలకష్ణ, వెంకట, నూరుల్ల, జాకీర్, నజీర్, రామాంజి, శంషాద్, శంకర్, హాజీ వలీ పాల్గొన్నారు.

అధికారులు, కాంట్రాక్టర్‌తో కార్మికుల చర్చలు విఫలం

బకాయి వేతనాలు, పిఎఫ్ ఖాతాల్లో జమ చేసేంత వరకు సమ్మె - ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కార్మిక సంఘాల నేతలు



సిఐటియు నాయకులతో చర్చలు జరుపుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీరామిరెడ్డి కార్మికులు చేపట్టిన సమ్మె నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్‌లతో సిఐటియు నాయకులు, శ్రీరామ్‌రెడ్డి కార్మికులతో జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. కార్మికుల బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలని, కార్మికుల తొలగింపులు, వేధింపులు ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం 18వ రోజుకు చేరుకున్నాయి. సమ్మె నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కార్యాలయంలో కాంట్రాక్టర్‌లు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో చర్చలు నిర్వహించారు. శ్రీరామ్‌రెడ్డి కార్మికులకు 5 నుంచి 10 నెలల బకాయి వేతనాలు, 30 నెలల నుంచి 40 నెలల పీఎఫ్ బకాయిలు చెల్లించాలని ఏప్రిల్ 6 నుంచి సమ్మె నిర్వహిస్తున్నారు. చర్చల్లో అధికారులు, కాంట్రాక్టర్లు, బకాయిలన్నీ చెల్లించేందుకు మే 15 వరకు గడువు కావాలని కోరారు. దీనికి యూనియన్ నాయకులు ఒప్పుకోలేదు. బకాయి జీతాలు, బకాయి పిఎఫ్ చెల్లించే వరకు సమ్మె కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. సమ్మెకు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం నుంచి తక్షణం నిధులు రావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కార్మికుల్లో వచ్చిన సందేహాలను నివృత్తి చేయాలన్నారు. లీటర్ బేస్ విధానం పట్ల, కనీస వేతనం పట్ల స్పష్టత తీసుకురావాలని కోరారు. బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ చర్చల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శిరీష, ఏఈలు మద్దయ్య, శ్రీనివాసులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సిఐటియు శ్రీసత్యసాయి జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ నాయకులు రాము, ఎర్రిస్వామి, వన్నూరు స్వామి, అశోక్, చిక్కన్న, నరేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మెగా డీఎస్సీలో అనంతకు అన్యాయం

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన మెగా డీఎస్సీలో అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, విఎన్ఐవి రాష్ట్ర అధ్యక్షులు రామన్న తెలిపారు. బుధవారం డివైఎఫ్ఐ, విఎన్ఐవి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సూపరింటెండెంట్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో జిల్లాలో ఎస్‌జిటి పోస్టులు పెంచాలన్నారు. పరీక్షలకు చదువుకునేందుకు 70 రోజులు గడువు ఇచ్చి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నూరుల్లా, నాయకులు రాజన్న, డీఎస్సీ అభ్యర్థులు వెంకటేష్, రమేష్ చౌదరి, వినోద్ పాల్గొన్నారు.

వివి.మోడల్ స్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం

రుద్రంపేట పంచాయతీలోని వివి.మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కస్పాండెంట్ రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పావని 533 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కలిసి పాఠశాల యాజమాన్యం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



ఉత్తమ ఫలితాలు రావడంతో వివి స్కూల్లో సంబరాలు


బాలాజీ హైస్కూల్ విజయకేతనం



తేజశ్వణి - 549

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం సమీపంలోని రుద్రంపేట పంచాయతీ ఆలమూరు రోడ్డులో ఉన్న బాలాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు పది ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. వంద శాతం ఉతీర్ణత సాధించి సత్తా చాటారు. జె.తేజశ్వని 549, జి.భరత్ కుమార్ రెడ్డి 541, జె.రాహుల్ 536, ఆర్.ధరనేశ్వర్ 534, బి.మహేష్ 531 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచారని కరస్పాండెంట్ కె.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అత్యధిక మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉతీర్ణత సాధించారని చెప్పారు. తమ పాఠశాలలో అనుభవజ్ఞు లైన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తుండడం వల్లే ఈ ఫలితాలు సాధించినట్లు తెలియజేశారు.



అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ ప్రభంజనం



నేహంత్ రెడ్డి 591

ప్రజాశక్తి అనంతపురం

అనంతపురం నగరంలోని అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిందని కరస్పాండెంట్ సాల్మన్‌రాజ్ తెలిపారు. పాఠశాల చెందిన నేహంత్ రెడ్డి 591 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. 38 మంది విద్యార్థులు 550 కంటే ఎక్కువ, 58 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ, 11 మంది 500 కంటే తక్కువ మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు వెన్నంటి నిలిచిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసాద్, చిన్ని పాల్గొన్నారు.



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

లోలూరు సమీపంలోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 10 ఫలితాలలో సత్తా చాటారు. పాఠశాల చెందిన దేవి శ్రీ ప్రసాద్ 591 మార్కులు రాజారెడ్డి 591 మార్కులు దీప్తి 590 మార్కులు యశ్విత 590 మార్కులు భానుచరణ్ 590 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుబ్బారెడ్డి ప్రతాపరెడ్డి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.



దేవిశ్రీ ప్రసాద్-591 కె.రాజారెడ్డి -590 దీప్తి -590

మాంటిస్సోరి విజయదుందుభి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మాంటిస్సోరీ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం

ప్రజాశక్తి-అనంతపురం

పది ఫలితాల్లో గుత్తి రోడ్డు, సంఘమేష్‌నగర్‌లో ఉన్న మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయదుందుభి మోగించారు. ఎస్.గానశ్రీ585 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. సిబి.తన్వీష్‌చరణ్, డి.హృదయ్‌వికాస్ తేజ582, డి.నీలాచలం580, పి.శ్రీవిజ్ఞ, తరుణ్‌రాజ్577, కె.చరిత, డి.అప్రానిమ్ర, 576, ఎస్.భవిత575, జి.పూజిత574, వై.వర్షిత, శివలాస్య573, వి,భావన, కె.రుషితే, తేజవికృత్570 మార్కులతో ప్రతిభ కనబర్చారు. 550 మార్కులు ఆపైన 34 మంది విద్యార్థులు, 500 మార్కులు ఆపైన 81 మంది విద్యార్థులు సాధించారు. ప్రథమ శ్రేణిలో 91 శాతం విద్యార్థులు పాస్ అయ్యారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపల్స్ రమాదేవి, పద్మావతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కె హైస్కూల్ విజయకేతనం




ప్రజాశక్తి - అనంతపురం

రుద్రంపేట పంచాయతీ వికాస్ నగర్ ఎస్ఆర్‌కె హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. తమ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఎన్.రజిని అనే విద్యార్థిని 581 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిందని అకడమిక్ డైరెక్టర్లు కె.సునీత రెడ్డి, రమేష్ తెలిపారు. వి.మోహన్ 579, ఎ.ప్రియాంక 572 మార్కులు సాధించారన్నారు. అత్యధికమంది ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించి నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యను అభ్యశించే విద్యార్థులు అంతా గ్రామీణ ప్రాంత విద్యార్థులే అన్నారు. అలాంటి విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

మోక్షిత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

విన్సెంట్ ఫెర్రర్‌నగర్‌లోని మోక్షిత్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులు అయ్యారు. జె.రజిత542 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. సి.వైష్ణవి540, కె.నీరజ536, బి.బాలాజి525, కె.నందిని519, బి.మమత516, ఎస్.కార్తీక్ 513 మార్కులు సాధించారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిసుబ్బారెడ్డి అభినంధించారు.



శ్రీ ప్రగతి సత్తా



సత్తా చాటిన విద్యార్థులతో కరస్పాండెంట్ వరదరాజులు

ప్రజాశక్తి అనంతపురం

అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ శ్రీ ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారని కరస్పాండెంట్ డాక్టర్ జి.వరదరాజులు తెలిపారు. పాఠశాలకు చెందిన కె.ధాత్రి 566 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిందన్నారు. బి.మనోజ్ 548, ఐ.కాశీవిశ్వనాథ్ 544, ఐ.చంద్రదత్ 543, పి.షాహిద్ రియాజ్ 535, ఐ.విష్ణు వర్ధన్ 508 మార్కులు సాధించారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం శ్రీ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ ప్రత్యేకతని తెలియజేశారు.

శ్రీచైతన్య ట్యాలెంట్ స్కూల్ విద్యార్థుల హవా

ప్రజాశక్తి-అనంతపురం

పది ఫలితాల్లో అనంతపురం మల్లేశ్వరి రోడ్డులోని శ్రీచైతన్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఇ.తన్విక (584 మార్కులతో పాఠశాలలో అత్యధికంగా మార్కులు సాధించారు. జి.హాసిని577, ఎ.పవన్567, ఎస్.సంజన 566, ఎస్.సఫీయా560, ఎ.ఇస్మాయిల్550, కె.కీర్తన531, జె.సమీరా531, పి.విద్యాదరి530, సి.యశస్విరాణా522, జి.భావన520, ఎస్.టి.పర్దీన్515, కె.వశిష్ఠ504 మార్కులు సాధించారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు.



ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు

లక్ష్మీ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం



జోష్నాశ్రీ 594 రుత్విక్ పవన్ రెడ్డి 594 సి. గీతికా 594,

ప్రజాశక్తి-అనంతపురం


లక్ష్మీ హైస్కూల్ విద్యార్థులు పదిలో అద్భుతమైన ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జోష్నాశ్రీ 594, సి. గీతికా 594, రుత్విక్ పవన్ రెడ్డి 594, హఫసన ఫిర్దోస్ 593, మహమ్మద్ రిహాన్ 593, లలిత్ కుమార్ రెడ్డి 593, దివిజేష్ రెడ్డి 592 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఏడు మంది విద్యార్థులు 590 మార్కులు, 39 మంది 580 మార్కులు, 570 ఆపైన సాధించిన విధ్యార్థులు 67మంది, 560 ఆపైన సాధించిన విద్యార్థులు 97 మంది, 550 ఆపైన సాధించిన విద్యార్థులు 117 మంది ఉన్నారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.

ఫలితాల్లో మేటి గుడ్ చిల్డ్రన్

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం నగరంలోని మారుతి నగర్‌లో ఉన్న గుడ్‌చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో మేటిగా నిలిచారని కరస్పాండెంట్ గాజుల చంద్ర తెలిపారు. ఎం.మాధుర్య 594, కె.శల్యారెడ్డి 592, వి.నిఖిల శ్రీ 591, పీపీ తహసీన్ 588, ఎస్.జ్యోత్స్న 587, ఇ.దీక్షిత గౌడ్ 584, ఆర్. సాయి బిందు 581, కె.రంజిత్ కుమార్ 580, మధులిక 580 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కషి చేసిన ఉపాధ్యాయ బందానికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

సాయి ఫ్రెండ్స్ విద్యార్థుల సత్తా



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కరస్పాండెంట్ మధు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం కళ్యాణ్ దుర్గం రోడ్డులోని సాయి ఫ్రెండ్స్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. పాఠశాల చెందిన డి.యాస్మిన్ 592, బి. రాహుల్ నాయక్ 579, ఎం.నరేంద్ర 573, వి.హర్షిణి 564, పి.సుదర్శన్ నాయుడు 561, బి.గ్రీష్మ 547, జి.జస్వంత్ యాదవ్ 549, పి.సుమంత్ 547, ఎస్.చాంద్ బాషా 535, ఎం.జయవంశీ 534, ఎస్.భరత్ కుమార్ 515, జి.సందీప్ 506, బి.సాయి ధనుష్ 501 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధు విద్యార్థులను అభినందించారు.


రామచంద్రన్ | కెసి.ప్రణయ్‌కార్తీక్ | ఎం.జస్వంత్‌రెడ్డి

కార్పొరేట్‌కు మిన్నగా రావూస్ ఫలితాలు

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం నగరం ఓబులదేవనగర్ రావూస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో కార్పొరేట్ స్కూల్స్‌కు మిన్నగా ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ ఎస్.మాధవరావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి బి.రామ్ చరణ్ 595 మార్కులు సాధించి నగరంలోనే టాపర్‌గా నిలిచారని తెలిపారు. కెసి.ప్రణయ్ కార్తీక్ 592, ఎం.జస్వంత్‌రెడ్డి 592, ఎస్.యోగేశ్వర్ 589, జి.హేముక్ష 589, కె.మోక్షిత్ రెడ్డి 587, ఎస్.అక్షయ 586 మార్కులు సాధించారన్నారు. ప్రథమ శ్రేణిలో 64 మంది ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు. 590 మార్కులు పైబడి ముగ్గురు, 580 మార్కులు పైబడి పదిమంది, 570 మార్కులు పైబడి ఐదుగురు, 560 పైబడి ఏడుగురు, 550 పైగా ఏడుగురు విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. తమ పాఠశాలపై ఎంతో నమ్మకం ఉంచి విద్యార్థుల తల్లిదండ్రులు పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



అత్యుత్తమ ఫలితాలు సాధించిన నవభారత్ విద్యార్థులతో యాజమాన్యం

నవభారత్ ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

పదోతరగతి ఫలితాల్లో అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులోని నవభారత్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 582 మార్కులతో ఎం.నందకిషోర్ పాఠశాల మొదటి స్థానంలో నిలిచారు. జి.అరవింద్‌యాదవ్ -576, కె.సాత్విక-576, ఎం.హేమలత-573, జి.శ్రేయ-570 మార్కులు సాధించారు. 500 పైన 35 మంది విద్యార్థులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్యం క్రమశిక్షణ కూడిన విద్యను అందించడమే ఈ ఫలితాల సాధించేందుకు సాధ్యమైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి పేర్కొన్నారు.


బి.రెన్నీలాప్రియ -596 | సి.పరినిత-579 | ఎస్‌ఎం.గౌస్-577

మినర్వ విద్యార్థికి 596 మార్కులు

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని బి.రెన్నీలాప్రియ 600 మార్కులకుగాను 596 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచి నట్లు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. సి.పరినిత-579, ఎస్‌ఎం.గౌస్ 577, బి.తేజస్విని 571, పి.హుస్సేన్ 571, కె.చరిత 563 మార్కులు సాధించినట్లు తెలిపారు ఇంతటి విజయాలు సాధించిన విద్యార్థుల మధ్య అయన టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.

విజన్ విద్యాసంస్థ విజయకేతనం

ప్రజాశక్తి-యాడికి

అతి సాధారణ విద్యార్థుల చేత అసాధారణ ఫలితాలు రాబట్టడంలో మరోసారి సత్తా చాటింది మండలంలోని విజన్ విద్యా సంస్థ. మొత్తం 60 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 13 మంది 550కి పైగా, 29మంది 500లకు పైగా మార్కులు సాధించారు. హెచ్.మాధవి-586, ఎం.అసిఫ్-582, ఎం.కల్పన-578, డి.జ్ఞానేశ్వర్‌సాయి-578, డి.విజయలక్ష్మి-574, యు.లోహిత-573 572మార్కులతో డి.నిక్షిత 568మార్కులతో డి.అఖిల 566 మార్కులతో సి.నరసింహ, 565 మార్కులతో సి.నవ్యశ్రీ, ఎ.గౌస్‌బాషా-565, బి.పవన్‌కుమార్- 553, రేణుక- 553, పి.వరలక్ష్మి, కె.జయరంగ-547, ఎం.లక్ష్మి, బి.రాజవర్ధన్‌నాయుడు-535, కే.దీపిక, టి.హాఫీజ-530, వి.జయశ్రీ, బి.సింధుజారెడ్డి-528, వడుగూరు మహమ్మద్ అప్సర్-523, ఎస్.విక్రాంత్‌రెడ్డి-517, కె.రుతిక-516, ఎన్.హర్షి-506, డి.యశ్వంత్-505, సనా కౌసర్-504, సి.ప్రణతి-502, జూహీతప్రియ-500 ప్రతిభను కనబరిచారు. విద్యార్థులను కరస్పాండెంట్ విశ్వనాథ్, యాజమాన్యం అభినందించారు.

'పది'లో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభచాటారు. మండల వ్యాప్తంగా 15 పాఠశాలల నుంచి 877 మంది హాజరుకాగా 569 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి 591 మార్కులు సాధించారని ఎంఇఒ నాగరాజు తెలిపారు.

'పది' ఫలితాల్లో 'శ్రీచైతన్య' సత్తా

ఆరుగురికి 596 మార్కులు

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆరుగురు విద్యార్థులు 596 మార్కులు సాధించారు. దీంతో బుధవారం నగరంలోని కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆ విద్యా సంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కమ్మభవన్ బ్రాంచ్ నుంచి వి.రోహిత్‌సాయి-596, అనంతపురం-3 రెసిడెన్షియల్ క్యాంపస్ నుంచి కె.వికాస్‌రెడ్డి-596, ఐపిఎల్ క్యాంపస్ నుంచి ఎస్.లక్ష్మీచాతుర్య-596, గుంతకల్లు-3 బ్రాంచ్ నుంచి టిఆర్.దీక్షిత్-596, హిందూ పురం బ్రాంచ్ నుంచి సి.శోభికలక్ష్మి-596, గోరంట్ల బ్రాంచ్ నుంచి పి.వివేకానందరెడ్డి 596 మార్కులతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. నలుగురికి-595, 56 మంది 590కి పైగా మార్కులు సాధించారన్నారు. అకడమిక్ షెడ్యూల్‌కు తోడు విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల అంకుటిత దీక్ష, అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని, వీరందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనాఖాన్, తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, రాధిక, కరీం, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో 'శ్రీచైతన్య' పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం

సాయి విజ్ఞాన్ పాఠశాల విజయవిహారం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో విజయకేతనం ఎగురువేశారు. కె. రోహిత్ 575, వరుణ్ సందేష్ 574, మహ్మద్ ఆరీఫ్ 571, కె.స్రవంతి 552, జె.జశ్వంత్ 549, బి.మణిచరణ్ 538, జి.కొట్టి సుబ్రమణ్యం 535, కె.రమేష్ 535, ఎం.పవన్‌కుమార్ 531, డి.మహిధర్ 528, సి.దివ్యాంజలి 524 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ప్రతిభను స్కూల్ డైరెక్టర్లు ఎంపీ.శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్‌లు అభినందించారు.


విక్టరీ సింబల్ చూపుతున్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం



విశ్వభారతి విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం కొవ్వూరు నగర్‌లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 10 ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన తన్వీర్ 595 మార్కులు సాధించి జిల్లా స్థాయి స్టాపర్‌గా నిలిచాడు. సేజల్ ప్రవీణ్ 591, ఇర్ఫాన్ నవాజ్ 590 మార్కులు సాధించి సత్తా చాటారు. 30 మంది 571 మార్కులకుపైగా సాధించారు. 500 మార్కులుపైగా 70 మంది విద్యార్థులు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనసూయదేవి, సుగుణాకర్, హెచ్‌ఎం ఆశా సుల్తానా, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



విజయ సంకేతం చూపుతున్న మాస్టర్ మైండ్స్ విద్యార్థులు, యాజమాన్యం

మాస్టర్స్ మైండ్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం

పది ఫలితాల్లో రాజీవ్‌కాలనీలోని మాస్టర్ మైండ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కె.రిషిత578 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. బి.పావని575, కె.సాహితి572, జి.గీతిక562, పి.హేమలత557, కె.సుహైల్532, డి.అలీమా475, ఎస్.హమీద్469, పి.సుహైల్415, ఎం.సత్యశ్రీ 396 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గౌసియాభాను మాట్లాడుతూ ఇంతటి ఫలితాల సాధించిన విద్యార్థులను అభినందించారు.

'సెయింట్ పాల్'లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని సెయింట్ పాల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ బి.సుగుణజ్యోతి తెలిపారు. వారిలో సి.వరుణ్ వైభవ్ తేజ-594 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచాడన్నారు. అలాగే టి.రోహన్-589, వి.సోనుశ్రీ-587, పి.వైభవ్‌గౌడ్-582, ఎం.సంతోష్-575, కె.లక్ష్మీసురభి-574, ఎం.మధురిమ-571తో పాటు 20 మంది 550కి పైగా మార్కులు, 47 మంది 500కి పైగా మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ బి.సుగుణజ్యోతి శుభాకాంక్షలు తెలిపారు.


సి.వరుణ్ వైభవ్ తేజ-594


చైత్ర - 591 | కె.లక్ష్యప్రజ్ఞ- 591 | జె.సుమంత్-579

సెయింట్ పీటర్స్ విద్యార్థుల విజయ కేతనం

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని హనుమేష్ నగర్‌లో ఉన్న సెయింట్ పీటర్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించినట్లు కరస్పాండెంట్లు చాకోచెన్, రజ్జి చాకో, ప్రిన్సిపల్ రాజేష్ తెలిపారు. కె.చైత్ర-591, కె.లక్ష్య ప్రజ్ఞ-591, వై.సైఫా అంజుమ్-584, జె.సుమంత్ -579, ఎల్.సాయియశస్వి-578 మార్కులు సాధించారు. మొత్తం 77మంది పరీక్షలు రాయగా 32 మంది 500కు పైగా మార్కులు సాధించారు.

ఉగ్రదాడి బాధించింది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అనంతపురం



భారతదేశంలో సమైక్యతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల క్రూరమైన ఆలోచనలు ఇక్కడ చెల్లవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని హతమార్చడంపై బుధవారం ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ఎన్‌డిఎ ప్రభుత్వం ఉపేక్షించదని, ఉగ్రవాదులు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఈ ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం చాలా బాధ కల్గించిందని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాద శక్తులను కూకటి వేళ్లతో పెకలించేందుకు భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు సిఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందన్నారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య : 'అనంత'

ప్రజాశక్తి -అనంతపురం



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామన్నారు.

శ్రీ బృహస్పతి విద్యానికేతన్ విజయఢంకా

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం సంగమేస్ నగరంలోని శ్రీ బృహస్పతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణ సాధించారు. టిడి.పూర్ణిత 574, సమీరా షేక్ 568, బి.అభినయ్ 560 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారని కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. అలాగే కె.నాగగౌతమి 552, పి.వర్షిత 550, ఎం.అమత 549, ఎం.గుణహాసిని 548, జి.ఆనిఫ్ సాదియా 531, ఎస్.షెక్షావలి 529, డి.తరుణ్ 529, జెఎం.వేద అమత 515, కె.యశ్వంత్ 506 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.


పూర్ణిత- 574



క్రీసెంట్ స్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో రామ్‌నగర్‌లోని క్రీసెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థి దీన-585 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. శివ చరణ్-575, పవన్ సాయి-558 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ షమీమ్, షకీల్ షఫీ ప్రిన్సిపాల్ వెంకటేష్ ఉపాధ్యాయులు అభినందించారు.


దీన- 585 | శివ చరణ్- 575 | పవన్ సాయి-558

భాష్యం ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యార్థులు పది ఫలితాల్లో విజయ దుందుభి మోగించారని ఛైర్మన్ రామకష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్ రాయలసీమ సీఈవో అనిల్ కుమార్ తెలిపారు. కె.సఫియా సుల్తానా 587 మార్కులతో టాపర్‌గా నిలిచారు. శ్రీనిధి 584, వరుణ్ 584, అమాన్ 583, హిమ వర్షిత 582 మార్కులు సాధించారు. 550 మార్కులపైన 23 మంది సాధించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జోన్ జెడ్‌ఈవీ రవివర్మ, ప్రిన్సిపాళ్లు బాలకష్ణ పాల్గొన్నారు.



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న యాజమాన్యం

పెద్దపప్పూరు మండల టాపర్లు వి.ఉష, చంద్రిక

ప్రజాశక్తి-పెద్దపప్పూరు



వి.ఉష- 588 | చంద్రిక-588 | కరుణప్రకాష్‌రెడ్డి-578

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలో ఉన్న మౌర్య స్కూల్ విద్యార్థిని వి.ఉష-588 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని స్కూల్ అధినేత లక్కినేని ఆంజనేయులు తెలిపారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థితో పాటు ఆమె తల్లిదండ్రులు వి.మల్లికార్జున, రాజేశ్వరి దంపతులను ఆయన అభినందించారు. మండలంలోని సాయిరాం స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. వెన్నపూస చంద్రిక-588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు సాయిరాం స్కూల్ ప్రిన్సిపల్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందంతో స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థి కరుణప్రకాష్ రెడ్డి-578 మార్కులతో గవర్నమెంట్ స్కూల్ మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒ ఓబుళపతి తెలిపారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు వెంకట్రామి రెడ్డి, లలిత గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. పెద్దపప్పూరు జడ్పీ హైస్కూల్‌లో 76 మందికి 50, నరసాపురంలో 35మందికి 27, అమ్మలదిన్నెలో 28 మందికి 20, జూటూరులో 33 మందికి 23, ముచ్చుకోటలో 19 మందికి 12, పెద్దఎక్కలూరులో 12 మందికి 10, గార్లదిన్నెలో 8 మందికి నలుగురు, జూటూరు కెజిబివిలో 38 మందికి 31, చీమలవాగుపల్లిలో 11 మందికి నలుగురు పాసైనట్లు ఎంఇఒ ఓబుళపతి తెలిపారు. మొత్తం 260 మందికి 181 మంది ఉత్తీర్ణత సాధించారు. మౌర్య స్కూల్‌లో 43 మందికి 43, శ్రీసాయిరాం స్కూల్‌లో 22 మందికి 21 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రయివేట్ స్కూళ్లలో మొత్తం 325 మందికి 245 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తెలిపారు.

'అనంతలక్ష్మి'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి అనంతపురం


నగర శివారులోని ఇటుకలపల్లి సమీపంలో ఉన్న అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు హాజరై మాట్లా డారు. పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకొని నిజమైన ప్రాథమిక విద్యావిధానంలోకి ప్రవేశించేం దుకు వీలుగా వారికి అర్హత, ప్రశంశా పత్రాలు అందిం చి అభినందించారు. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిఎఒ నరసింహారావు, హెచ్‌ఎం షాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్న అనంత రాముడు

ఇంజినీరింగ్ కళాశాలలోశక్తి యాప్‌పై అవగాహన

అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రామ్మూర్తి తెలిపారు. ముఖ్యఅతిథిగా శక్తి టీం సభ్యులు ఎఎస్ఐ జి.బాబాఫక్రుద్దీన్ హాజరై మాట్లాడారు. మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, హింస, తదితర ఘటనలపై వెంటనే నివేదించేందుకు రూపొందించిన అద్భుతమైన డిజిటల్ సాధనం శక్తి యాప్ అన్నారు. ప్రతి విద్యార్థిని ఈ యాప్‌ని డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో శక్తి టీం సభ్యులు వలి, సుగుణ, శాంత, దేవదానం, ఫారుక్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు ఖలీల్‌బాషా, నవీన్‌కుమార్, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

మత సామరస్యాన్ని ఓర్వలేకనే ఉగ్రదాడి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

ప్రజాశక్తి-గుంతకల్లు

భారత దేశంలో మతసామరస్యాన్ని ఓర్వలేకనే పహల్గామాలో హిందువులపై ఉగ్రవాదులు దాడులు చేశారని, దీన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. జగదీష్ మాట్లాడుతూ భారతదేశ సమైక్యతను దెబ్బతీయడానికి ఉగ్రవాదులు ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ పర్యటించిన సమయంలో ఇలాంటి దాడి చేసి కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేయాలని కుట్రలో భాగమే ఈ దాడి అన్నారు. ఎన్ని దాడులు చేసినా కాశ్మీర్ ముమ్మాటికీ భారతదేశంలో అంతర్భాగమే అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపి, మహమ్మద్ గౌస్, రాము రాయల్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


కె.అరవింద్-583 | పి.అవినాశ్-582 | జి.ప్రణతి-579

అత్యుత్తమ ఫలితాలు 'నవత' సొంతం

ప్రజాశక్తి -అనంతపురం


అనంతపురం ప్రజాశక్తి నగర్‌లోని నవత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ కె.రంగారెడ్డి, కె.నారాయణరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన కె.అరవింద్ 583, పి.అవినాష్ 582, జి.ప్రణతి 579, ఎం.మంజునాథ్ 569, జి.విష్ణు 564, కె.రుత్విక 560, టి.ప్రణవి 503, బి.యశ్వంత్ 550 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. తమ పాఠశాలలో డే స్కాలర్, రెసిడెన్షియల్ విద్యా బోధన అందుబాటులో ఉందన్నారు.



ఎం.షీజ-(596)కు స్వీటు తినిపిస్తున్న పాఠశాలయాజమాన్యం

'శ్రీవివేకానంద' విజయ దుందుభి

ప్రజాశక్తి-ఉరవకొండ


ప్రహర్షిత-588 | యామిని-588

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించింది. ఎం.షీజ-596 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచింది. అలాగే మోదుపల్లి యామిని-588, జి-ప్రహర్షిత-588, లక్ష్మీజోషి-588 మార్కులు సాధించారు. షీజను కరస్పాండెంట్ నాగరత్న, తల్లిదండ్రులు బాబయ్య, షర్మిల(శర్మాస్ బేగం) అభినందించి స్వీట్లు పంచారు. విద్యార్థిని తండ్రి బాబాయ్య ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా పని చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT GOOTY
E.P No: 37/2023 in O.S No: 128/2016

Between:
B.Suresh Babu ...**DECREE HOLDER**
And
Posa Krishna Veni ...**JUDGMENT DEBTOR**

PERSONAL NOTICE TO JUDGMENT DEBTOR

To,
Posa Krishna Veni, S/O P.Prabhakar, Residing at Jangala Colony, Tadipatri Road, Gooty Town & Mandal of Ananthapuramu Dist.

పై అర్జీలో రెస్పాండెంట్‌క ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయడం జరిగింది. అందువలన కోర్టువారు ఇందుమూలముగా తెలియ జేయడం ఏమనగా రెస్పాండెంట్ అయిన మీరు లేక మీ తరుపు వకీలు 08-05-2025వ తేదిన హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా తీర్మానం చేయుదురని తెలపడం అయినది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఆర్.రామగోపాల్,
ఆర్.శివరామ కృష్ణ
D.Hr.తరుపు న్యాయవాదులు, గుత్తి

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY
O.S. No: 134/2023

Between:
R.Varadappa ...**Plaintiff**
And
K.Ravikumar ...**Defendant**

To,
K.Ravikumar. S/o Late Nagaiah Setti, Business, Hindu, aged 46 years, D.No:1/1768, Vani Nagar, Pamidi Village & Mandal, Ananthapuramu Dist.

నోటీసు

29/06/2011 తేదిలో మీరు మా కక్షిదారుని వద్ద రూ.50,000/- (అక్షరాలా యాభై వేలు రూపాయిలు మాత్రమే) తీసుకొని అందుకుగాను మీరు దిగువ తెలిపిన మీ ఆస్తిని మా కక్షిదారుడు పేరిట చూపుడాయకుపు దస్తావేజు వ్రాయించి యిచ్చినావు.కాని చూపుదాయకపు దస్తావేజు ద్వారా నీవు తీసుకున్న బాకీ బాపతు మొత్తము చెల్లించక కాలయాపన చేస్తున్నావు.వాది అయిన మా కక్షిదారుడు బాకీ బాపతు మొత్తం రాబట్టుటకు నీ మీద వ్యాజ్యము తెచ్చినాడు. బాకీ బాపతు మొత్తము చెలించక పోయిన యెడల దిగువ తెలిపిన మీ ఆస్తిని వేలము వేయించి, తన బాకీ బాపతు మొత్తము రాబట్టుటకు కూడా సదరు దావాలో కోర్టు వారిని కోరి వున్నాడు.కాని నీకు కోర్టు ద్వారా జారి చేసిన నోటీసులు ముట్టనందున, ఈ పేపరు నోటీసు ప్రకటన ద్వారా ప్రతివాది అయిన నీకు తెలియజేయడం ఏమనగా పై దావా 13/05/2025 తేదిలో కోర్టు నందు నీ హాజరు నిమిత్తము వాయిదాగా ఉన్నది. 13/05/2025 తేదిలో 10:30 గం.లకు నీవుగాని, నీ తరుపు వకీలు ద్వారా గానీ కోర్టులో హాజరై నీ వాదనలు లేదా ఆక్షేపణలు తెలుపుకోవలెను.13/05/2025 తేదిలో నీవు గాని నీ తరుపు న్యాయవాది కాని కోర్టులో హాజరు కాక, ఎలాంటి సమాధానము తెలుపుకోనని యెడల, కోర్టు వారు నీ పరోక్షమందు తీర్మానము చేయుదురని యిందుమూలముగా తెలపడమైనది.

SCHEDULE

Open sites bearing Plot No. I & 2 Property situated near Dhathatreya Swamy Temple, near D. No. 13/465, Navodhaya Colony. Pamidi Town and Mandal R.D. of Anantapur, S.R.D. of Pamidi with the following full particulars and boundaries:-

Sy. No.	**Extent**
249 Ac.13-33 Cents paiki,	Ac. 3 - 00 Cents paiki plot No.s 1 & 2 (Two Plots)

Measurements:- **East-West**:- 31 Feet or 9.455 meters (Northern side) **East- West**:- 27 feet or 8.235 meters (Southern side) **North-south**:- 56 Feet or 17.08 meters or 180.44 Sq. Yards.
Boundaries:- **East**:- Plot No. 3 **West**:- Land belongs to Chintha Sunkanna **North**:- 20 feet Road **South**:- Land belongs to Hostel Sunkanna

K. Manohar Babu, P. Obtilesu, M.Nazeer Ahamed,
Advocates, Gooty.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటారు. మొత్తం 290 మంది పరీక్షలు రాయగా 140 మంది(48శాతం) ఉత్తీర్ణత సాధించగా, వారిలో 21 మంది 500కు పైగా మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం గంధం శ్రీనివాసులు తెలిపారు. వారిలో జె.వీణ-583, ఆనంద్ కిషోర్-569, అలేఖ్య-568 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ఫస్ట్ డివిజన్‌లో 71 మంది, సెకండ్ డివిజన్‌లో 40 మంది, థర్డ్ డివిజన్‌లో 29 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసి సభ్యులు అభినందించి సన్మానించారు. శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థి మహేష్-584 మార్కులతో మండల టాపర్ నిలిచాడు. స్థానిక శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థి గణేష్-592 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఫిలిప్‌కుమార్, డీన్ తిప్పారెడ్డి తెలిపారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి మొత్తం 742 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 326 మంది పాసైనట్లు ఎంఇఒ మల్లికార్జున ఓ ప్రకటకలో తెలిపారు.

రాయదుర్గంలో 67 శాతం ఉత్తీర్ణత

రాయదుర్గం : మండలంలో మొత్తం 1,445 మందికి గానూ 964మంది(67 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ నాగమణి తెలిపారు. నారాయణ పాఠశాలలో వందశాతం, సెయింట్ పాల్, రీసెంట్ పాఠశాలల్లో 96 శాతం, వాణి పాఠశాలలో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మున్సిపల్ మోడల్ స్కూల్‌లో 18 శాతం, పల్లేపల్లి-28శాతం పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 59.65 శాతం, ప్రయివేటు పాఠశాలల్లో 66.71 శాతం ఉత్తీర్ణులయ్యారు. పట్టణంలోని సెయింట్ పాల్ స్కూల్‌కు చెందిన సి.వరుణ్‌వైభవ్‌తేజ-594, నారాయణ స్కూల్‌కు చెందిన కె.తనుశ్రీ-593, పిఎస్‌ఆర్ స్కూల్‌కు చెందిన ఎస్.టాంజలియా అంజుమ్-593, జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన దబ్బడి ఝాన్సీ-592, నారాయణ స్కూల్‌కు చెందిన జె.ప్రత్యూష-590 అత్యధికంగా మార్కులు సాధించారు.

పామిడి : మండలంలోని 5 ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో 94 మందికి 76 మంది పాసవగా సూర్యప్రతాప్‌రెడ్డి-583, మధుసూదన్-582, రఫియా-578 మార్కులు సాధించారు. కెజిబివిలో 40 మందికి 36 మంది పాసవగా శరణ్య-557, చౌడేశ్వరి-545, ఈరేశ్వరి-524 మార్కులు సాధించారు. టి.సి. ప్రభుత్వ పాఠశాలలో 172 మందికి 86 మంది పాసవగా దీపేష్-571, ప్రణీతబాయ్-547, శైలజ 492 మార్కులు సాధించారు. జడ్పీ హెచ్‌ఎస్‌లో 30 మందికి 13 మంది పాసయ్యారు. ఖాదరపేట జడ్పీహెచ్‌ఎస్‌లో 53 మందికి 32, ఎద్దులపల్లిలో 58 మందికి 32, సరస్వతీ విద్యా మందిరంలో 63 మందికి 60, శ్రీచైతన్య పాఠశాలలో 47 మంది 44, ట్రినిటీ పాఠశాలలో 45 మందికి 42, ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాలలో 69 మందికి 64, కృష్ణవేణి పాఠశాలలో 26 మందికి 24, విజ్ఞాన్ పాఠశాలలో 15 మందికి 13 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 73.7 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ఎంఇఒలు జయానాయక్, సత్యనారాయణ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

గుత్తి : మండలంలో మొత్తం 1,357 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 988 మంది(73శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ బి.రవినాయక్ తెలిపారు. కెజిబివి, శ్రీరామానుజన్ ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కెజిబివిలో జి.రుషిత-559, ఎస్.రుక్సానా- 542, శ్రీవాణి-520, మోడల్ స్కూల్‌లో జి.నరసింహ-593, మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో మైథిలి-592, ఎపిఎస్‌డబ్ల్యుఆర్(రజాపురం)లో కావ్య-586, శ్రీరామానుజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎం.నాగార్జున-563 మార్కులు సాధించారు. విద్యార్థులను కెజిబివి ప్రిన్సిపల్ రుద్రాక్షి, శ్రీరామానుజన్ హైస్కూల్ కరస్పాండెంట్ జయరామ్ అభినందించారు.



గుత్తి ఎపి మోడల్ స్కూల్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థి నరసింహ సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

నార్పల మండల టాపర్‌గా విజయలక్ష్మి

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రభుత్వ గుర్తింపు పొందిన మొత్తం 12 పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవగా 71 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒలు కృష్ణయ్య, నారపరెడ్డి తెలిపారు. స్థానిక నేతాజీ పాఠశాలలో 24 మందికి 24 మంది(వంద శాతం) ఉత్తీర్ణత సాధించగా విజయలక్ష్మి-581 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ బాలుర పాఠశాలలో 85 మందికి 51 మంది(60 శాతం) పాసైవగా మదన్‌కుమార్(518)టాపర్. బాలికల పాఠశాలలో 152 మందికి 101 మంది(66శాతం) పాసవగా గంగోత్రి(566)టాపర్. కేశేపల్లి జడ్పీ హైస్కూల్‌లో 84 మందికి 65 మంది(77శాతం) పాసవగా పృథ్వీనాథ్(576)టాపర్. గూగూడు జడ్పీ హైస్కూల్‌లో 24 మందికి 13 మంది(54శాతం) పాసవగా ఆసిఫ్(458)టాపర్. బండ్లపల్లి జడ్పీ హైస్కూల్‌లో 26 మందికి 19 మంది(73శాతం) పాసవగా చరిత(578)టాపర్. పప్పూరు జడ్పీ హైస్కూల్‌లో 29 మందికి 20 మంది(69శాతం) పాసవగా నిహారిక(557)టాపర్. నార్పల కెజిబివిలో 39 మందికి 33 మంది(85శాతం) పాసవగా సాయిదక్షిత(577)టాపర్. పప్పూరు గురుకుల పాఠశాలలో 77 మందికి మందికి 68 మంది(88శాతం) పాసవగా నాగచైతన్య(578)టాపర్. మిత్ర పాఠశాలలో 33 మందికి 32 మంది(99శాతం) పాసవగా శారద(562)టాపర్. ఎల్‌ఎస్‌ఆర్‌డబ్ల్యు పాఠశాలలో 40 మందికి 39 మంది(99శాతం) పాసవగా శ్రుతి(560)టాపర్. సరస్వతీ విద్యామందిరంలో 28 మందికి 27 మంది(96శాతం) పాసవగా సతీష్‌కుమార్(571)టాపర్.

బొందలవాడ కావ్యశ్రీకి 586 మార్కులు

నార్పల మండలంలోని బొందలవాడ గ్రామానికి చెందిన కావ్యశ్రీ-586 మార్కులు సాధించింది. కావ్యశ్రీ బిఆర్ అంబేద్కర్ రాజాపురం గురుకుల పాఠశాలలో చదివింది. ఆమె తల్లి లక్ష్మీదేవి పప్పూరు గురుకుల పాఠశాలలో స్వీపర్ పనిచేస్తుంది. తల్లి కష్టాన్ని కళ్లారా చూసిన కావ్యశ్రీ ఎంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

గుంతకల్లు మండల టాపర్ గా కె.జ్యోతి

ప్రజాశక్తి-గుంతకల్లు

మండలంలోని కసాపురం జడ్పీ హైస్కూల్‌కు చెందిన కె.జ్యోతి 584 మార్కులు సాధించి మండల, టౌన్ టాపర్ గా నిలిచింది. గుంతకల్లు పట్టణ, మండల పరిధిలో మొత్తం 18 జడ్పీ, మున్సిపల్ రైల్వే, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 1,175 మందికి 627 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒలు మస్తాన్, సుబ్బరాయుడు తెలిపారు.

గుత్తి మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని ఎపి ఆదర్శ పాఠశాల విద్యార్థి జి.నరసింహ 593 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. పాఠశాలలో 96 మంది పరీక్షలు రాయగా 78 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎన్.ఉష తెలిపారు. 24 మంది 500పైగా మార్కులు సాధించారన్నారు. పి.వైష్ణవి-586, కిరణ్ కుమార్-585, కె.హర్ష-578, ఇ.దిరాజ్-572, జి.ఉమామహేశ్వరి-566 మార్కులు సాధించారు. మండల టాపర్ జి.నరసింహను ప్రిన్సిపల్ ఎన్.ఉష, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

అమ్మాయిలదే హవా

గుమ్మఘట్ట : మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 118 మంది హాజరుకాగా 109 మంది ఉత్తీర్ణత సాధించారు. సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన అనూష 580 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అనూష తల్లిదండ్రులు పాలనాయక, మహాలక్ష్మి వ్యవసాయ కూలీలు. పి.కీర్తన-572, గ్లోరీ తెరిసా-569, ఎస్.మౌనిక-564, వై.ధరణి-558, బి.పవిత్ర-558, కె.రేణు-558 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. కలుగోడులో 21 మందికి 8, పూలకుంటలో 31 మందికి 16, రంగచేడులో 28 మందికి 16, నేత్రపల్లిలో 71 మందికి 35, భూపసముద్రంలో 21 మందికి 12, గొల్లపల్లిలో 92 మందికి 26, గుమ్మఘట్టలో 35 మందికి 13, గోనబావిలో 43 మందికి 21, తాళ్లకెరలో 52 మందికి 13, కెజిబివిలో 36 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించారు.

పుట్లూరు : మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 66శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 56 మందికి 27, కెజిబివిలో 36 మందికి 32, మోడల్ స్కూల్‌లో 74 మందికి 67, కొండేపల్లి జడ్పీ హైస్కూల్‌లో 8 మందికి ఇద్దరు పాసయ్యారు. ఎస్.గూడూరులో 24 మందికి 11, కడవకల్లులో 56 మందికి 25, వేలుట్లలో ఆరుగురికి ఐదుగురు పాసయ్యారు. మోడల్ స్కూల్‌లో 16 మంది 500కి పైగా మార్కులు సాధించారు. వారిలో వి.అక్షయ-568, ఎ.రుచిత- 565, బి.మంజునాథరెడ్డి-559, ఇ.హార్ధిక్‌కుమార్-559 మార్కులు సాధించారు.

శింగనమల : ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత, అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలు.. శింగనమల జడ్పీ హైస్కూల్‌లో 76 మందికి 44 మంది పాసవగా హరికృష్ణ-525, సోదనపల్లిలో 28 మందికి 15 మంది పాసవగా శశి-521, సలకంచెరువులో 32 మందికి 14 మంది పాసవగా సంధ్య-554, వెస్ట్ నరసాపురంలో 18 మందికి 10 మంది పాసవగా లీలావతి-524, తరిమెలలో 66 మందికి 28 మంది పాసవగా అఫ్రీన్-516, ఆకులేడులో 17 మందికి 10 మంది పాసవగా అత్యధికంగా 454 మార్కులు సాధించారు. సి.బండిమీదపల్లిలో 29 మందికి 16 మంది పాసవగా సింధు-446, పెరవలిలో 14 మందికి ఆరుగురు పాసవగా అనుశ్రీ-412, కెజిబివిలో 36 మందికి 15 మంది పాసవగా శ్రీప్రిటా 473, ఎంజెపి బిసి గర్ల్స్ స్కూల్‌లో 75 మందికి 56 పాసవగా వాసవి-558 మార్కులు సాధించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 170 మందికి 168 మంది పాసవగా దివ్యశ్రీ ప్రసాద్, రాజారెడ్డి-591 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒలు నరసింహరాజు, శివప్రసాద్ తెలిపారు.

యల్లనూరు టాపర్ పి.భవిత

ప్రజాశక్తి-యల్లనూరు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ శారదా విద్యా మందిరం విద్యార్థిని పి.భవిత 591 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాలలో 46మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 41 మంది ఉత్తీర్ణులు అయ్యారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. యల్లనూరు పాఠశాలలో 52 మంది పరీక్షలు రాయగా 17 మంది, కూచివారి పల్లిలో 21మందికి గాను 9మంది, తిమ్మంపల్లిలో 69మందికి గాను 34మంది, వెన్నపూసపల్లిలో 17మందికి గాను 12మంది, కెజివిబి పాఠశాల 36మందికి 24మంది, ఆదర్శ పాఠశాల 55 మందికి గాను 28మంది ఉత్తీర్ణత సాధించారు. శ్రీ శారదా విద్యా మందిరం, ఆదర్శ పాఠశాలలో నితిన్ కుమార్ రెడ్డి 584, తేజశ్విని 577, గగన రెడ్డి 565, నవ్యశ్రీ 551, రేష్మ 546, లాస్య 531, క్రాంతిరేఖ, 529, అయేషా 523 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో ఎన్.హరిప్రియ 583, వై.వీణమాధురి 540, ఆలేఖ్య 533, తిమ్మంపల్లిలో వై.వినయ్ కుమార్ 565, సి హరిణి 538 బి.పవిత్ర 522, పి.హర్ష వర్ధన్ 516, కె.నిరంజన్ కుమార్ రెడ్డి 511, కె.శివ జ్యోతి 503, వై.వర్షిత 503, యల్లనూరు కెజిబివిలో పి.శివపార్వతి 535, కె.హరిత 509 మార్కులు సాధించారు.


గర్భిణులతో మాట్లాడుతున్న మలేరియా సబ్‌యూనియట్ అధికారి నాగేంద్రప్రసాద్

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-రాయదుర్గం

గర్భిణులు, పాలిచ్చే తల్లులు సమతుల ఆహారం తీసుకోవాలని, తద్వారా బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పుడతారని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఓ సచివాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రోజుకి మూడు కంటే ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవాలని, గింజధాన్యాలు, మొలకెత్తిన పప్పులు, పాలు, మాంసం, గుడ్లు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలన్నారు. శిశువు ఎముకలు, దంతాలు రూపుదిద్దుకోవటానికి, తల్లిపాలు పెరగటానికి ఆహారంలో అదనపు కాల్షియం చాలా అవసరం అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ రోజూ 20 నిమిషాలు ఉదయం ఎండలో నడిస్తే విటమిన్ డి లభిస్తుందన్నారు. ప్రతి నెలా డాక్టర్‌చే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఫోన్‌లో కిల్కారి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో వచ్చే ఆరోగ్య సూచనలు, సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శులు నాగమణి, తులసి, ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేయాలి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ(ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్)ను రెన్యువల్ చేయాలని దళిత జన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌కె.రాజు డిమాండ్ చేశారు. కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు కల్పతరువుగా ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్‌డిటి) సేవలకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఆ సంస్థకు సంబంధించి నిధుల వినియోగానికి అవసరమైన ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతుల పునరుద్ధరణను నిలిపివేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని, తద్వారా ఆర్‌డిటి సంస్థ ద్వారా అందుతున్న సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకే ఆర్‌డిటికి విరాళాలు అందిస్తున్న విదేశీ సంస్థలపై నిషేధం విధించిందని దీని వల్ల ఆర్‌డిటికి ఏటా విరాళంగా వస్తున్న నిధుల్లో కోత పడిందన్నారు. తాజాగా లైసెన్స్ పునరుద్ధరణ ఆపివేయడంతో నిధుల వినియోగంపై ప్రభావం పడనుందని ఆయన తెలిపారు.

వేసవి సెలవుల్లో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని దుర్గం గ్రామంలో ఉన్న ఎంపియుపి పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ నుంచి పాఠశాలలకు సెలవుల నేపథ్యంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సర్పంచి సాకే రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే పలు జాగ్రత్తలను సూచించారు. సమావేశంలో హెచ్‌ఎం నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయ బృందం ఇందిర, లక్ష్మీకుమారి, వెంకటేశ్వర్లు, రమేష్‌రెడ్డి, శివారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తల సాకే పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు

రేషన్‌కార్డుదారులకు నిత్యావసరాలు ఇవ్వకపోతే సహించం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు అందించకపోతే ఉపేక్షించేది లేదని తహశీల్దార్ మునివేలు హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఆర్‌ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ మాట్లాడుతూ డీలర్లు కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. రాని వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ప్రతిఒక్కరికీ పంపిణీ చేయాలని లేనిచో చర్యలు తప్పవన్నారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరి చేత ఆధార్‌కార్డు అప్డేట్ చేయించాలన్నారు. సమావేశంలో స్టాక్ పాయింట్ డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్, డీలర్ సంఘం అధ్యక్షులు పి.మోహన్, ఉపాధ్యక్షుడు తిప్పయ్య, డీలర్లు పాల్గొన్నారు

బ్రేక్స్ సిస్టమ్ మెయింటెనెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో బ్రేక్స్ సిస్టమ్ మెయింటెనెన్స్‌పై బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోని ప్రారంభించారు. ఆర్‌ఎం మాట్లాడుతూ మెకానికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్రేక్ సిస్టమ్ లోపం వల్ల ఎక్కడా ఆక్సిడెంట్స్ జరగకూడదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ పి.రమేష్, నార్ బ్రేమ్సే బ్రేక్ సిస్టమ్ కంపెనీ సీనియర్ సర్వీస్ ఇంజినీర్ రాధాకృష్ణ లేటెస్ట్ బ్రేక్స్ టెక్నాలజీ గురించి తెలిపారు. వెహికల్‌పై ప్రాక్టికల్ ట్రెనింగ్ ఇప్పించారు. శిక్షణ కార్యక్రమంలో అనంతపురం, గుంతకల్లు డిపో మేనేజర్లు, జిల్లా మెయింటెనెన్స్ ఇన్‌ఛార్జులు, బ్రేక్స్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

కంచి సుభాన్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గణిత శాస్త్ర పరిశోధక విద్యార్థి కంచి సుభాన్‌కు ఎస్కే యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈయన ఆర్ట్స్ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ గద్దల ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో 'అయస్కాంత హైడ్రో డైనమిక్ వేడి, ద్రవ్యరాశి బదిలీ లక్షణాలు, వివిధ ప్రవాహ డైనమిక్స్‌తో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహం' చేసిన పరిశోధనకు అవార్డు దక్కింది. ప్రస్తుతం సుభాన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో(బేతంచర్ల, నంద్యాల జిల్లా) గణిత శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఇతడు రాసిన పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమయ్యాయి.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బర్‌మియా తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా వివిధ వార్డుల్లో నూతనంగా వేస్తున్న బోర్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా తాగునీటి బోర్లు వేసి వాటికి పైపు లైన్లు అనుసంధానం చేసి తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ డిఇఇ హేమచంద్ర, సిబ్బంది ఉన్నారు.

'స్ఫూర్తి' బుక్ స్టాల్‌లో ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం


పుస్తక దినోత్సవంలో పాల్గొన్న పుస్తక ప్రేమికులు

నగరంలోని స్ఫూర్తి బుక్ స్టాల్‌లో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పుస్తకాలు చదవడం ద్వారా మెదడులో చనిపోయిన కణాలు తిరిగి పునరజీవనం పొందుతాయని అధ్యక్షులు కామని రవి శేఖర్ రెడ్డి తెలిపారు. మహిళలు మంచి పుస్తకాలు చదవడం ద్వారా కుటుంబం బాగుపడుతుంది అని వక్తలు తెలిపారు. అంతకుముందు ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారి ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో స్ఫూర్తి బుక్స్ అధినేత వేణుగోపాల్‌రెడ్డి, భోగేశ్వర్‌రెడ్డి, శేషసాయిరాజు, ఆశ్రయ క్రిష్ణారెడ్డి, నల్లపరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చెన్నకేశవులు, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలి

ప్రజాశక్తి-పామిడి

ముస్లిం మైనారిటీల హక్కులను కాలరాసే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని మండల యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. పట్టణంలోని షాదీఖానాలో బుధవారం కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు రహీం అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపడతామన్నారు. అనంతరం ప్రజాశక్తి రూపొందించిన ప్రత్యేక సంచికను విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సీనియర్ జర్నలిస్ట్ రత్నరాజు, ఖిల్లా మజీద్ ముతవల్లి బికె.రహీం, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై వినతి

ప్రజాశక్తి-యాడికి

స్థానిక వెంగమనాయుడు కాలనీలో పది రోజుల నుంచి తాగునీరు సరఫరా కావడం లేదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, కాలనీ వాసులు బుధవారం ఎంపిడిఒ వీర్రాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, వడ్డే రాముడు, చిన్న కుళ్లాయిరెడ్డి, వెంకటస్వామి, చారు ఆంజనేయులు, వెంకటరమణ, సురేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


దళితులపై దాడులను అరికట్టాలి

ప్రజాశక్తి-గుత్తి

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని వైసిపి ఎస్సీ సెల్ కన్వీనర్లు మల్లికార్జున, ఆంజనేయులు, నాయకులు వి.వరదరాజులు, కెవి.రమణ భీమలింగ, నాగేంద్రబాబు, సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ బుధవారం పట్టణంలో వైసిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ, మండల కన్వీనర్లు కె.మధుసూదన్‌రెడ్డి, జి.గంగరాజుయాదవ్, నాయకులు డి.హుస్సేన్‌పీరా, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, సివి.రంగారెడ్డి, గురుప్రసాద్ యాదవ్, బి.రమేష్‌రెడ్డి, కటిక మున్నా, పాలేటి మధుసూదన్‌రెడ్డి, వెల్డింగ్ రవూఫ్, కౌన్సిలర్లు ఎన్.ఫారూఖ్,వాల్మీకి శివ,తదితరులు పాల్గొన్నారు.

వడ్డీతోనే పంట రుణాలను రెన్యువల్ చేయాలి

ఎల్‌డిఎంకు రైతు సంఘం వినతి


ఎల్‌డిఎంకు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కరువు జిల్లాలో రైతులు పంట, బంగారు రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకు రెన్యువల్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డిఎం) బి.నరసింగరావును బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. తీవ్ర కరువుతో ఇబ్బంది పడుతున్న రైతుల సమస్యలను గుర్తించి వడ్డీతో రెన్యువల్ చేయాలన్నారు. ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలన్నారు. పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారుల తీరు మారాలి


అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

ప్రజాశక్తి-గుంతకల్లు

మున్సిపాలిటీ ఇంజినీరింగ్ విభాగంలోని ఎంఈ, ఏఈల నిర్లక్ష్యం కారణంగానే వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, వారి తీరు మారాలని కౌన్సిలర్ పవన్ కుమార్ గౌడ్ అన్నారు. ఛైర్‌పర్సన్ నంగినేని భవాని అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పలువురు అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తమ, తమ వార్డులలో అభివృద్ధి పనులు జరుగడం లేదని ధ్వజమెత్తారు. టిడిపి కౌన్సిలర్ ఆర్.పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులకు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. ఎంఈ లీలాకృష్ణ ప్రసాద్, ఏఈ సుదర్శన్ పద్ధతి మార్చుకోవాలన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చడానికి కూడా నిధులు లేవా అని ప్రశ్నించారు. విద్యుత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలు తొలగించాలని కౌన్సిలర్ కృపాకర్ కోరారు. పారిశుధ్యం, తాగునీరు, తదితర సమస్యలపై కౌన్సిలర్ లింగన్నతో పాటు పలువురు కమిషనర్ నయీమ్ అహ్మద్‌ను నిలదీశారు. శివారు కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కౌన్సిలర్ ఊడదల ప్రభాకర్ కోరారు. సమావేశంలో టిడిపి, వైకాపా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, మెప్మా, శానిటేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నోటీసులను వెనక్కు తీసుకోండి : యుటిఎఫ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్


డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌కు ఇచ్చిన నోటీసులను తక్షణమే రద్దు చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రమణయ్య, రాష్ట్ర పూర్వపు కార్యదర్శి కోటేశ్వరప్ప డిమాండ్ చేశారు. బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ ఎం.ప్రసాద్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 అకడమిక్ సంవత్సరానికి సంబంధించి ఇంటర్ విద్యార్థుల ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాలలో 75 శాతం కంటే తక్కువ ఫలితాలు వచ్చిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రిన్సిపాళ్ల నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి వచ్చిన ఫలితాలు చాలా మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. ఫలితాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ ఇలా ఒత్తిడికి గురి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, నాయకులు శ్రీనివాసులు, ఆదిశేషయ్య, వీరేశ్వరాచారి, నాగభూషణం, బాబురావు, మహమ్మద్ గౌస్, వెంకట నాయుడు, మోడల్ స్కూల్ నాయకులు విజయుడు, వరలక్ష్మి, జగదీశ్వర్ రెడ్డి, విక్రమ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధస్సు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న జెవివి నాయకులు

పుస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి చెందుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ.శంకర్ గౌడ్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పిటిసి మైదానం గేటు వద్ద జెవివి పుస్తక వారోత్సవాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విషయాన్ని తెలుసుకోవడమే కాకుండా మానవ మేధస్సు అభివద్ధికి కూడా ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సాకే భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు జెవివి ఆధ్వర్యంలో పుస్తక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ నాయకులు కష్ణమోహన్, ప్రజా సంఘాల నాయకులు రామిరెడ్డి, బాలకష్ణ, ఎస్కేయు విశ్రాంత అధ్యాపకులు కె. మల్లికార్జున రెడ్డి, జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి, కె.వీరరాజు, నాయకులు తిరుపాలు, లక్ష్మీనారాయణ, ప్రసాద్ రెడ్డి, రామకష్ణ, ఎర్రిస్వామి, ముత్యాలు, రాజేష్ పాల్గొన్నారు.